

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల జిల్లా వార్తలు
శనివారం 26 ఏప్రిల్ 2025





నీట మునిగిన వరి (ఫైల్)

- పంటల బీమా అమలుకు ప్రభుత్వం కసరత్తు
- గత ప్రభుత్వ హయాంలో పీఎంఎఫ్‌బీవైపై నిర్లక్ష్యం
- జిల్లాలో ఫసల్ బీమా అమలుకాక నష్టపోతున్న రైతులు
- ఏడాదిన్నరగా మార్గదర్శకాల కోసం ఎదురుచూపులు..

ఈ సారైనా బీ(ధీ)మా వచ్చేనా..?

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ప్రకృతి వైపరీత్యాలకు ఎదురీదుతూ పంటను దక్కించుకోవడానికి నానాతంటాలు పడుతున్న అన్న దాతలకు నష్టాలు తప్పడం లేదు. పంటల బీమా పథకం అమలులోకి రాకపోవడంతో రైతన్నలు ఆవే దన చెందుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రకృతి కన్నెర్రతో నష్టపోతున్న రైతులకు ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజ నను అందిస్తూ వచ్చింది. తెలంగాణలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీమా పథకాన్ని అటకెక్కించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆశలు కల్పిం చింది. మార్గదర్శకాలు జారీ అవుతాయని ఎదురుచూ స్తున్న రైతులకు రెండు సీజన్లు గడిచిపోయినా ఫసల్ బీమా యోజన అమల్లోకి తేకపోవడంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీమా పథకాన్ని ముందుకు తీసుకరాకపోవడంతో రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

తాజాగా పంటల బీమా అమలుకు మళ్లీ కసరత్తు ప్రారంభించడంతో రైతుల్లో ఆశలు మొదలయ్యాయి. బ్యాంకర్లు ఆర్థిక, వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫసల్ బీమా పథకంపై విధివిధానాలను రూపకల్పన చేయాలని చర్చించారు. దీంతో ఈసారైన బీమా పథకం అమల్లోకి వస్తుందా అని రైతులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో 11క్లస్ట ర్లుగా విభజించి అమలు చేయడానికి పూనుకున్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో వానాకాలం సీజన్‌లో 2.42 లక్షల ఎకరాలు, యాసంగిలో 1.80లక్షల ఎక రాల వరకు వివిధ పంటలు సాగు చేస్తున్నారు.

ప్రతి సీజన్ లోనూ వడగళ్ల వర్షాలు, కుంభవృష్టితో రైతులు తీవ్రం గా నష్టపోతూనే ఉన్నారు. పంట చేతికి వచ్చే దశలో రైతులకు నష్టం కలగకుండా 2016లో ఫసల్ బీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ పథ కాన్ని 2020లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిలిపి వేసింది. బీమాపై అవగాహన లేకపోవడంతో రైతులు సద్వినియోగం చేసుకోలేదు.

బీమాతో రైతులకు ధీమా..

వానాకాలం, యాసంగి సీజన్లలో పంటలు వేసు కునే రైతులకు ఫసల్ బీమా యోజన ధీమాగా ఉంటుంది. పంట నీటమునిగినా, వడగళ్ల వాన, ఇసుక మేటలు వేసినా, తుఫాను ప్రభావంతో పంట లకు కలిగే నష్టాలకు బీమా వర్తిస్తుంది. బీమాకు సంబంధించి ప్రీమియంలో రైతు వాటా వానాకాలం సీజన్‌లో 2శాతం, యాసంగిలో 1.5శాతం, వాణిజ్య ఉద్యానవన పంటలకు 5 శాతం ఉంటుంది. మిగిలిన ప్రీమియంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సగం చొప్పున భరిస్తాయి. ఇందులో రైతు వాటా ప్రభుత్వ మే చెల్లిస్తుందని గతంలో ప్రకటించారు. ప్రస్తుతం దీనిపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. వానాకాలంలో ఐదు పంటలు, యాసంగిలో 6 పంటలకు వర్తించే యోచన కూడా చేశారు. వానాకాలంలో వరి, కందు లు, మొక్కజొన్న, వేరుశెనగ, జొన్న, యాసంగిలో వరి, పప్పుదినుసులు, మొక్కజొన్న, వేరుశెనగ, మిను ములు, జొన్న పంటలకు వర్తింపచేస్తారని రైతులు భావించారు. కానీ ఫసల్‌బీమాయోజనపై మార్గదర్శ కాలే జారీ కాలేదు. పథకం అమలైతే 2.5 ఎకరాల పంట నష్టంలో 33 నుంచి 50 శాతం వాటిల్లితే వరికి రూ.1.05 లక్షలు, మొక్కజొన్న

మిగతా 8లో..

ఉగ్రవాద సంస్థలను మట్టుబెట్టాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు

వేములవాడ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : పహల్గామ్‌లో పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. పహల్గాం మృతుల ఆత్మశాంతి కోరుతూ శుక్రవారం సా యంత్రం కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పుల్కం రాజు, పులి రాంబాబుగౌడ్, నామాల లక్ష్మీరాజం, ఇప్పపూల అజయ్, గూడూరి మధు, అన్నారం శ్రీనివాస్, కొక్కుల రాజు, ముప్పిడి శ్రీనివాస్, నాగుల విష్ణు ప్రసాద్, ముప్పిడి శ్రీధర్, అరుణ్ తేజ చారి, బైరి నాగరాజు, బుస దశరథం, నేరెళ్ల తిరుమల్ గౌడ్, అక్రమ పాషా, నూగూరి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ముస్తాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : భూమస్యలు పరిష్కరించ డమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. ముస్తాబాద్‌లోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి, ఆర్‌వోఆర్ చట్టంపై జరిగిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం రుపొందిచిన భూభారతి, ఆర్‌వోఆర్ చట్టాలపై పలు అంశాలను వివ రించారు. చట్టాలు అమల్లోకి వచ్చాయని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారని వివరించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామం లో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం ధరణిలో ఉన్న రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఎడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆ దరఖాస్తులను ఆర్డీవో, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారన్నారు. దరఖాస్తుదా రునికి అభ్యంతరాలుంటే కలెక్టర్ భూమి ట్రిబ్యునల్‌లో అప్పీల్ చేసుకో వచ్చన్నారు. భూసమస్యలు, హద్దుల సమస్యలు రాకూడదనే ఉద్దశ్యం తో రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన చట్టంలో జియో ట్యాగింగ్‌తో అలాగే మ్యాప్‌తో పాసుపుస్తకాలను జారీ చేయనుందని వెల్లడించారు. దీంతో రైతులకు దారి సమస్య ఇతర ఇబ్బందులు ఎదురుకావన్నారు. అన్ని అర్హతలు ఉండి భూసమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఆర్డీవో రాధాబాయి, మార్కె ట్ కమిటీ చైర్‌పర్సన్ రాణినర్సింలు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, తహసీల్దా ర్ సురేశ్, మాజీ జడ్పీటిసి సభ్యుడు యాదగిరిగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అంజనేయరావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

మండలంలోని కొండాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పరిశీలించా రు. ఎప్పటికప్పుడు ధాన్యం తూకం వేయాలని, తరలించడానికి సరిప డా వాహనాలున్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్ సురేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఐకేపీ నిర్వాహకులున్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి

- మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలి - కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

సిరిసిల్ల, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ మహేష్ బీ గితేతో కలిసి జిల్లాస్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్య లు, మాదకద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదకద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన వాల్‌పోస్టర్‌లు, హ్యాండ్‌బుక్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ముఖ్య ప్రణా ళికఅధికారి ప్రస్తుతం క్రాప్‌కటింగ్ పరిశోధన జరుపుతున్నారని, వీరితో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ముగిసిన సంద ర్భంలో పరిసరాల్లో ఉన్న పాన్‌షాప్ వంటి వాటిపై నిఘా పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా బహిరంగంగా మద్యం సేవించకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్, మండల వ్యవసాయ అధికారి, వైద్యాధికారులు పంచాయతీ కార్యదర్శు లతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందిం చాలన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమ యాల్లో తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బార్ లు, వైన్‌షాప్‌లు, ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడా లన్నారు. బార్ నిర్వాహకులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేసి ప్రతిరోజు ఎప్పుడు మూసివేస్తున్నారో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ ని యంత్రణపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను వివరించే వీడియోలు, పోస్టర్‌లు ప్రదర్శించాలని, అవ గాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్‌లను పోలీస్‌లు, ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద అందుబా టులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. రైస్‌మిల్లులు, ఇటుక బట్టీల వద్ద కార్మిక అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్పీ మహేష్ బీ గీతే మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో రాధాబాయి, కార్మికఅధికారి నజార్ అహ్మద్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ భవాని, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష, విద్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలి



రుద్రంగిలో రైతులతో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

రుద్రంగి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాల ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనిఖీ చేశారు. రైతులతో కొనుగోలు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చెలుకల తిరుపతి, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, గడ్డం స్వామి, తర్రె లింగం, పల్లి గంగాధర్, ఎర్రం రాజలింగం, దయ్యాల శ్రీనివాస్, సనుగుల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి..

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు, న్యాయాధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి నుంచి సిరిసిల్లకు బదిలీపై వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తికి న్యాయవాదులు ఘనస్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో గౌరవం పెంచే లా సమష్టిగా పనిచేద్దామన్నారు. జిల్లా కోర్టు సముదాయం నిర్మాణానికి సహా యసహకారాలు అందిస్తానన్నారు. సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూ పల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్‌లు సమన్వయంగా పనిచే సేందుకు తాము కృషిచేస్తామన్నారు. బార్ అసోసియేషన్ అధ్వర్యంలో జిల్లా ప్రధానన్యాయమూర్తి పి. నీరజ, 1వ అడిషనల్ సెషన్స్ జిల్లా జడ్జి పుష్పలతలను ఘనంగా సత్కరించారు. సీనియర్‌సివిల్ జడ్జి లక్ష్మణాచారి, 1వ అడిషనల్ జూని యర్ సివిల్ జడ్జి సృజన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంక టి, ఉపాధ్యక్షులు సజ్జనం అనిల్‌కుమార్, మహిళా ప్రతినిధి పుష్పలత, లైబ్రరీ కార్యదర్శి శరత్‌రెడ్డి, క్యాషియర్ వేముల నరేశ్, సీనియర్, జూనియర్ న్యాయవా దులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఈత సరదా విషాదంగా మారకూడదు : ఎస్పీ

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఈత సరదా విషాదంగా మారకుండా జాగ్రత్తపడాలని ఎస్పీ మహేశ్ బి గితే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అయన మాట్లాడుతూ చిన్నచిన్న నిర్లక్ష్యాలు ప్రాణనష్టానికి దారితీయవచ్చన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు, యువకులు ఎండవేడి నుంచి సేద తీరడానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు కాలువల వద్దకు ఈత కోసం వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈక్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఏదైనా సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణాలకే ప్రమాదమన్నారు. పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.

స్టిక్కర్ ఆవిష్కరణ

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): డాడీస్ రోడ్ యాప్ స్టిక్కర్‌ను ఎస్పీ మహేశ్ బి గీతే ఆవిష్కరించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారికి స్టిక్కర్ ఉపయోగ పడుతుంద న్నారు. ప్రమాదాలు జరిగినపుడు మనిషి ప్రాణాలు కాపాడడమే డాడీస్ రోడ్ యాప్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల ప్రమా దం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం వెళుతుందన్నారు. రాపెల్లి రాజ లింగం, ముప్పిడి గంగారెడ్డిలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల కలెక్టరేట్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఒక ప్రకటనలో కోరారు. ఈఅవార్డుల కోసం జిల్లాలో ధైర్య సాహసాలు, క్రీడలు, సామాజికసేవ, సైన్స్ టెక్నాలజీ, పర్యావరణం, సాంస్కృతిక కళల్లో ప్రతిభ కనబర్చి, ఐదు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలలోపు బాల బాలికలు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన వారు జూలై 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ప్రశాంతంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఓపెన్‌స్కూల్‌లో పదో తరగతితో పాటు ఇంట ర్మీడియేట్ పరీక్షలు శుక్రవారం ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాధికారి జనార్థన్‌రావు తెలిపారు. జిల్లాలో ఉదయం 3 పరీక్ష కేంద్రాల్లో జరిగిన ఇంటర్మీడియెట్ పరీక్షలకు 704 మంది విద్యార్థులకు 638 మంది విద్యార్థులు హాజరుకాగా, 66 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2 సెంటర్లలో జరిగిన పదో తరగతి పరీక్షలకు 52మంది విద్యార్థులకు 47 మంది విద్యార్థులు హాజరుకాగా, ఐదుగురు గైర్హాజరైనట్లు డీఈవో తెలిపారు.

సన్న వడ్ల సేకరణకు రైస్ మిల్లులు సిద్ధం : కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతుల ధాన్యం సేకరించేందుకు రైస్‌మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సన్నవడ్లు పండించిన రైతు లు తమ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమశాతంతో విక్రయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 18 రైస్‌మిల్లులు సన్న వడ్లు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. సరైన ప్రమాణాలతో సన్నవడ్లు విక్ర యించి రైతులు ప్రభుత్వమిచ్చే బోనస్ పొందాలని సూచించారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొ క్కును చెల్లించుకున్నారు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్లపల్లి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిగెల రాజు, గుగ్గిళ్ల భరత్‌గౌడ్, కిషన్, శ్రీనివాస్, దేవదాస్, వినోద్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. .



వెంటాడిన విధి..

● 21 రోజుల వ్యవధిలో ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి



ఎల్లవ్వ, నరేందర్, నర్సయ్య(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కూలి పనులు చేస్తూ కాలం వెళ్లదీస్తున్న ఓ కుటుంబంపై విధి కన్నెర్ర జేసింది. అనారోగ్యం, ఆత్మహత్య రూపంలో 21రోజుల వ్యవధిలో ఒకే కుటుంబంలోని ముగ్గురిని కబళించింది. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ గ్రామంలో ఈనెల 3న గడ్డి నర్సయ్య(55) అనారోగ్యంతో చనిపోయాడు. కుటుంబ పెద్ద మరణం నుంచి తేరుకోక ముందే నర్సయ్య కొడుకు నరేందర్(24) మండల కేంద్రంలో ఓ మహిళ తనపై తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు వెళ్లడానికి కారణమైందని మనస్థాపంతో ఈనెల 22 ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రీకొడుకులు చనిపోయిన బాధ నుంచి కోలుకోక ముందే నర్సయ్య తల్లి గడ్డిఎల్లవ్వ(80) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. ఐదుగురు నివసిస్తున్న ఇంటిలో ముగ్గురు చనిపోవడంతో నర్సయ్య భార్య లక్ష్మీ, పెద్ద కొడుకు నవీన్‌లు మిగిలారు. 21రోజుల వ్యవధిలో ముగ్గురు మృతిచెందడం స్థానికంగా విషాదం నింపింది.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

లక్షెట్టిపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని అంద్రబోర్ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్‌కు చెందిన చెవుల రాజలింగయ్య(62) తన ద్విచక్రవాహనంపై ఊత్కూర్ చౌరస్తా నుంచి అంద్రబోర్‌లోని తనకుమారుని వద్దకు వెళ్తుండగా వెనుకాల నుంచి ఓకారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైనవైద్యంకోసం కరీంనగర్ తరలించగా అక్కడచికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య నలుగురుపిల్లలు ఉన్నారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

యువతి అనుమానాస్పద మృతి

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కరీంనగర్ టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం... పెద్దపల్లి జిల్లా పాలితం గ్రామానికి చెందిన బాసిల్లి ఝాన్సీ(23) ఓప్రైవేట్ హాస్పిటల్‌లో నర్సుగా విధులు నిర్వర్తిస్తోంది. ఇద్దరు స్నేహితులతో కలిసి జ్యోతినగర్‌లో ఒక గదిలో ఉంటోంది. గురువారం రాత్రి భోజనం అనంతరం ఆమె గదిలోనే ఉండగా స్నేహితులు నిద్రించడానికి బిల్డింగ్‌పైకి వెళ్లారు. వారికి పరిచయం ఉన్న అజయ్ అనే వ్యక్తి వారికి ఫోన్ చేసి ఝాన్సీ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని చెప్పడంతో కిందికి వచ్చి చూశారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందింది. ఝాన్సీ మృతిపై తమకు అనుమానాలున్నాయని మృతురాలి తండ్రి శంకర్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అలంకారప్రాయంగా..

● వినియోగంలోకి రాని నూతన అంగన్‌వాడీ భవనాలు ● ఆటలకు దూరమవుతున్న చిన్నారులు





నిరుపయోగంగా ఉన్న అంగన్‌వాడీ భవనాలు, చిన్నారులకు అందుబాటులోకి రాని క్రీడా పరికరాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఆధునిక వసతులతో ప్రాథమిక విద్యను అందించాలనే లక్ష్యంతో ఒకే ప్రాంగణంలో అంగన్‌వాడీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాల భవనాలను గత ప్రభుత్వం నిర్మించినా వినియోగంలోకి రాకుండా పోయాయి. ఫలితంగా చిన్నారులకు ఆటలు దూరమవుతున్నాయి. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాల భవనాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా గత సర్కారు ఆధునిక వసతులతో నిర్మించింది. 'మన ఊరు- మన బడి' కార్యక్రమంలో భాగంగా ప్రారంభించి అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు విద్యను అందిస్తున్నా.. అంగన్‌వాడీ కేంద్రాలు మాత్రం స్థానిక పురాతన పాఠశాల గదుల్లోనే కొనసాగిస్తున్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల కోసం ప్రత్యేక వసతులు కల్పించిన ప్రయోజనం లేకుండాపోతోంది. అంగన్‌వాడీ కేంద్రం-2, 3లోని పిల్లలు అరకొర సౌకర్యాల నడుమ అవస్థలు పడుతున్నారు. విశాలమైన భవనాలు, ఆట వస్తువులు ఉన్న నూతన భవనాల్లోకి అంగన్‌వాడీ కేంద్రాలను తరలించడం లో సంబంధిత శాఖ అధికారులు అభ్యంతరమేమిటని చిన్నారుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నూతన భవనాల్లోకి తరలించి ఆటపాటలతో కూడిన విద్య అందేలా చూడాలని కోరుతున్నారు.

నూతన భవనాల్లోకి కేంద్రాలను తరలించేలా చర్యలు..

లక్ష్మీరాజం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాల ప్రాంగణంలో ఉన్న నూతన భవనాల్లోకి తరలించేలా చర్యలు చేపడుతున్నాం. చిన్నారులు, తల్లులకు ఆధునిక వసతులు, ఆటలు అందుబాటులోకి వచ్చేలా చూస్తాం. గతంలో పాఠశాల ప్రాంగణంలోకి కేంద్రాలను తరలిస్తే తల్లులు, గర్భిణులు భోజనం చేసేందుకు దూరమవుతుందనే కారణంతో పురాతన పాఠశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశాం. అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణులు, స్థానికులతో చర్చించి కేంద్రాలను నూతన భవనాల్లోకి మార్చుతాం.

తూకంలో జాప్యం.. రైతుల పడిగాపులు



ప్రభుత్వ కేంద్రంలో కొనుగోలు చేస్తున్న ప్రైవేటు వ్యాపారి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో జాప్యం వల్ల రైతులు పడిగాపులు కాస్తున్నారు. తూకంలో ఆలస్యం.. మేఘాలు కమ్ముకుంటుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేసేదేమీ లేక రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించేందుకు సిద్ధపడుతున్నారు. ఇదేఅదనుగా భావించి ప్రైవేటువ్యాపారులు కేంద్రాల్లో వాలుతున్నారు. క్వింటాలుకు రూ.1750 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ప్రైవేటుపరం అవుతున్నా సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. అధికారులు స్పందించి కొనుగోళ్లను వేగవంతం చేసి ప్రభుత్వ మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆర్‌ఎంపీ ఆత్మహత్య

మేడిపల్లి, ఏప్రిల్ 25: అనారోగ్యం కారణంగా ఓ ఆర్‌ఎంపీ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. మేడిపల్లికిచెందిన ఆర్‌ఎంపీ సంబారు జగదీష్ బాబు(44) మూడు సంవత్సరాల నుంచి తీవ్రమైన మెడనొప్పితో బాధపడుతున్నాడు. నాలుగునెలల క్రితం హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అపరేషన్ చేయించుకున్నాడు. కానీ మెడనొప్పి తగ్గలేదు అపరేషన్ కోసం రూ.5లక్షల వరకు ఖర్చు అయింది. అనారోగ్యంతో జీవితంపై విరక్తిచెంది శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి మృతిచెందాడని నిర్ధారించారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య రూపాశ్రీ ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ మధుకర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గొర్రెల దొంగతనానికి యత్నం

హుజూరాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పరిధిలోని దమ్మక్కపేటలో గురువారం రాత్రి గుర్తుతెలియని ఇద్దరువ్యక్తులు గొర్రెల దొంగతనానికి ప్రయత్నించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గొర్రెల కాపరులు మేతకోసం దమ్మక్కపేటకు వచ్చి మందను ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి గొర్రెలు అరవడంతో కాపరులు లేచి చూడగా ఇద్దరు వ్యక్తులు గొర్రెల వద్ద కనిపించారు. వారిలో ఒకరిని పట్టుకోగా, మరో వ్యక్తి పరారయ్యాడు. అతడిని హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. గొర్రెల కాపరి యజమాని బీరప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. నెల రోజులుగా 40 గొర్రెలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని బీరప్ప వాపోయాడు.

అంగన్‌వాడీ టీచర్‌పై తేనెటీగల దాడి

హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్‌పై తేనెటీగలు దాడిచేశాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముత్యాల సరోజన అనే అంగన్‌వాడీ టీచర్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో చెట్టుపై ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా వచ్చి దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన సరోజనను స్థానికులు హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు..

తంగళ్లపల్లి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో విద్యుత్‌స్తంభానికి కారు ఢీకొనడంతో ఒకరికి గాయాలయ్యాయి. సిద్దిపేట నుంచి సిరిసిల్ల వైపు వస్తున్న కారు సారంపల్లి గ్రామశివారులో మూలమలుపు వద్ద విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న సాగర్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. కాగా, విద్యుత్ స్తంభం విరిగి కింద పడిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. కారు యజమాని సెస్‌కు నష్టపరిహారం కింద రూ.10వేలు చెల్లించాడు. రెండు గంటల తరువాత విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేశారు.

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

● 250 గ్రాముల బంగారు ఆభరణాలు, భారీగా నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పట్టణంలో చోరీకి పాల్పడిన కేసుల్లో చిగురుమామిడి మండలం నవాబ్‌పేటకు చెందిన కంది సంపత్‌రెడ్డి, వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన సూర రవిని అరెస్టు చేసినట్లు, వారి వద్ద 250 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శుక్రవారం కరీనంరగ్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నవాబ్ పేటకు చెందిన సంపత్‌రెడ్డి కరీంనగర్ బస్టాం డ్‌లో ఫిబ్రవరి 14న మహిళ బ్యాగ్ నుంచి 16.5 తులాల బంగారం, ఫిబ్రవరి 24న మరో మహిళా బ్యాగ్ నుంచి 47 గ్రాముల బంగారం, ఏప్రిల్ 8న ఓ వృద్ధుడి బ్యాగ్‌లో నుంచి 13 లక్షల నగదు చోరీచేశాడు. నిందితుడు శుక్ర వారం కమాన్‌చౌరస్తా వద్ద అనుమానా స్పదంగా కనిపించగా ఒకటో టౌన్ సీఐ కోటేశ్వర్ అదుపులోకి తీసుకొని విచారించారు. బస్టాండ్‌లో చోరీలకు పాల్పడు తున్నట్లు వెల్లడైంది. నర్సంపేటకు చెందిన సూర రవి ఏప్రిల్ 13న సప్తగిరి కాలనీలోని ఒక ఇంటిలో చొరబడి 175 గ్రాముల బంగారం, రూ.35వేల నగదును ఎత్తుకెళ్లాడు. పద్మనగర్ చౌరస్తాలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా రెండో టౌన్ సీఐ సృజన్‌రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు.

అతడివద్ద నుంచి 100గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న బంగారం, నగదును సీజ్ చేసినట్లు, ఇద్దరిని కోర్టులో హాజరుపర్చను న్నట్లు సీపీ తెలిపారు. నిందితులను పట్టుకొని సొత్తును రికవరీ చేయడంలో కీలకంగా వ్యవహరించిన టౌన్ ఏసీపీ వెంకటస్వామితోపాటు సీఐలు బిల్ల కోటేశ్వర్, సృజన్‌రెడ్డి, ఎస్సైలు, సిబ్బందిని అభినందించారు.

ఎస్‌యూ స్టోర్‌రూంలో అగ్ని ప్రమాదం



స్టోర్ రూం సమీపంలో కాలిపోయిన చెట్లు



దగ్ధమవుతున్న పేపర్లు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం స్టోర్ రూంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవిం చింది. ప్రమాదంలో ఎస్‌యూకు చెందిన దిద్దిన పరీక్షపేపర్లు దగ్ధమ య్యాయి. 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆన్సర్ పేపర్లు ఈ మంటల్లో దగ్ధమైనట్లు జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అగ్నిప్రమాదంపై కొత్తపల్లి పోలీసులు విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. గురువారం ఉదయం నుంచిరాత్రి వరకు ఫైర్ సిబ్బంది 4ఫైరింజన్‌లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వారు వెళ్లిన అనంతరం వేకువజామున మళ్లీ మంట లు చెలరేగడంతో అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి.

బావిలో పడి వృద్ధుడి మృతి

వీణవంక, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎండీ అంకుస్(78) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలోపడి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కొంత కాలంగా అంకుస్ మానస్థితి సరిగలేదు. శుక్రవారం ప్రమాదవశాత్తు ఇంటి ముందు ఉన్న వ్యవసాయ బావిలోపడి నీటిలో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కూమారుడు ఎండీ ఇబ్రహీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో ఇద్దరి మృతి

జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి సమీపంలో నివాసం ఉంటున్న గొల్లపెల్లి జగన్ గౌడ్(38) అనే యువకుడు వడదెబ్బతో మృతిచెందాడు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో తట్టుకోలేక వడదెబ్బ తగిలి మృతిచెందాడు. మృతునికి భార్య జల, ఇద్దరు చిన్నారులు నిక్షిత, నిత్యశ్రీ ఉన్నారు. జగన్‌గౌడ్ మృతితో కుటుంబీకులు తీవ్రంగా విలపిస్తున్నారు.



వెంకన్న (ఫైల్)

జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలానికి చెందిన వొల్లాల వెంకన్న(55) వడదెబ్బతో శుక్రవారం మృతి చెందాడు. వెంకన్న జీప్ నడిపిస్తుంటాడు. గతంలో పక్షవాతం రావడంతో ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇటీవలే ఆరోగ్యం కుదుటపడింది. మధ్యాహ్నం భోజనం చేసి బయటకు కాలినడకన వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి పడుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించేలోపు మృతిచెందాడు. ఎండల తీవ్రతతో వడదెబ్బ తగిలి మృతిచెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

వివాహితను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

వీణవంక, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంజాల సమ్మయ్య తనను వేధిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన ఓ మహిళ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కథనం ప్రకారం.. వివాహిత పిల్లలతో ఒంటరిగా ఇంటిలో ఉండగా సమ్మయ్య ఇంటికి వెళ్లి తన కోరిక తీర్చాలని వేధింపులకు గురిచేశాడన్నారు. ఈ మేరకు సదరు మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

ఆకాశంలో మబ్బులు.. అన్నదాతల్లో గుబులు

● కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం..



సెద్దాలలో ధాన్యాన్ని కాపాడుకోవడానికి కవర్లు కప్పుతూ ఇబ్బందులు పడుతున్న రైతులు

కోనరావుపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఆకాశంలో మబ్బులు కమ్ముకుంటుండ డంతో.. అన్నదాత్లో గుబులు రేగుతోంది.. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం మూలుగుతుండ డంతో కుప్పలను కాపాడుకోవ డానికి రైతులు పాట్లు పడుతు న్నారు. కోనరావుపేట మండలం లో శుక్రవారం సాయంత్రం మబ్బులు కమ్ముకోవడంతో ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు ఇబ్బందులు పడ్డారు. మండలంలో మబ్బులు కమ్ము కొని ఈదురుగాలులు రావడంతో వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో రైతులు నానా ఇబ్బందిపడ్డారు. ధాన్యం కుప్పలపై కవర్లు కప్పి కాపాడుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా కవర్లు లేకపోవడంతో ప్రభుత్వం అన్ని వసతులు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

అప్పుల బాధ భరించలేక యువకుడి ఆత్మహత్యాయత్నం

● చికిత్స పొందుతూ మృతి

మంథనిరూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన ఆకుల రాజేష్(32) అనే యువకుడు శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంథని పోలీసుల కథ నం ప్రకారం.. గుంజపడుగు గ్రామానికి చెందిన రాజేష్ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతని కుమారుడికి అరోగ్యం బాగాలేకపోవడంతో చికిత్స కోసం అప్పులుచేశాడు. అప్పులుతీర్చే దారిలేకపోవడంతో గురు వారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమ నించిన కుటుంబసభ్యులు చికిత్సకోసం కరీంనగర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య అకుల లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బెదిరింపులకు పాల్పడిన దంపతులపై కేసు

చందుర్తి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): భూమి హద్దురాళ్ల తొల గింపు విషయంలో ఓ వ్యక్తిని చంపుతామని బెదిరించిన ఘటనలో దంపతులపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య శుక్రవారం తెలిపారు. ఎస్సైకథనం ప్రకారం.. కొనరావుపేట మండ లం మామిడిపల్లి గ్రామానికి చెందిన కాటిపెల్లి రాజిరెడ్డికి చందుర్తి మండలం ఎనగల్ గ్రామశివారులోని సర్వే నంబర్ 427లో 10 గుంటల భూమి ఉంది. కొంత భూమి చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికిచెందిన గుండెకర్ల తిరుపతికి సంబం ధించిన భూమిలో అదనంగా ఉన్నట్లు సర్వేయర్ గుర్తించారు. సర్వేయర్ నిర్ణయించిన భూమికి హద్దురాళ్లను ఏర్పాటు చేశారు. తిరుపతి హద్దురాలను తొలగించడంతో ఇద్దరి మధ్య గొడవ తలెత్తింది. హద్దురాళ్లను తొల గించి చంపేస్తామని బెదిరింపులకు పాల్పడిన ఎన్గల్ గ్రామానికి చెందిన గుండెకర్ల తిరుపతి-విజయ దంపతులపై రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి

● గంగాధర పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసిన సీపీ గౌస్ ఆలం



కేసుల రికార్డులను పరిశీలిస్తున్న సీపీ గౌస్ ఆలం

గంగాధర, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేకనిఘా ఉంచి వారికదలికలను గమనిస్తుండాలని సీపీ గౌస్‌ఆలం అన్నారు. శుక్రవారం గంగాధర పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్షనిర్వహించారు. కేసులు పెండింగ్‌కుగల కారణాలను అడిగి తెలుసుకుని వాటిని త్వరగా పూర్తిచేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని, సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రజలతో మమేకం కావాలని ఆదేశించారు.ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామానికి ఒక ప్రత్యేక పోలీస్‌సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. గంజాయి రవాణా, ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్‌బియ్యం రవాణా, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈసందర్భంగా స్టేషన్ సిబ్బందితో అయన ముచ్చటించారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో ఎస్ఐ వంశీకృష్ణ, ఇతర సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

రేఖది హత్యే: సీఐ శ్రీనివాస్‌గౌడ్

గంభీరావుపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం గజసింగవరంలో చెరుకూరి రేఖది అనుమానాస్పద మరణం కాదని, హత్యేనని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అత్యాచారయత్నంలో శ్రీకాంత్ రేఖను హత్య చేశాడని సీఐ వెల్లడించారు. గజసింగవరం ఘటనపై సీఐ శ్రీనివాస్‌ను వివరణఅడగా, రేఖది హత్యేనని తెలిపారు. రేఖను హత్య చేసిన అనంతరం భయంతో శ్రీకాంత్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తన భార్యను శ్రీకాంత్ అనే వ్యక్తి హత్య చేశాడంటూ మృతురాలి భర్త మహేష్ ఇచ్చిన ఫిర్యాదు చేశాడని సీఐ వెల్లడించారు.

మత విభజనలు దేశానికి ప్రమాదకరం

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్‌వీరయ్య

భగత్‌నగర్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మత విభజనలు దేశానికి ప్రమాదకరమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్‌వీరయ్య అన్నారు. శుక్రవారం నగరంలోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉగ్రవాదాన్ని ఐక్యంగా అంతమొందించాలన్నారు.పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత అమానుష, హేయమైన చర్య అని, దేశ ప్రజలు ఒక్కటిగా ఎదుర్కొని టెర్రరిజాన్ని తుద ముట్టించాలన్నారు. ఘటనపై లోతైన దర్యాప్తు జరపాలన్నారు.

కాశ్మీర్‌లో ఉగ్రవాదం అంతమైందని ప్రధాని, హోంమంత్రి ప్రకటించారన్నారు. పెద్ద నోట్ల రద్దు సందర్భంగా కూడా నకిలీ నోట్లు టెర్రరిస్టులకు అందుబాటులో లేకుండా చేయాలనే నోట్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రకటనలకు ఆచరణలకు పూర్తి విరుద్ధంగా కాశ్మీర్‌లో పరిస్థితులు ఉన్నాయన్నారు. దేశంలోని 143 భారత పౌరులను ఐక్యంగా నిలబెట్టాల్సిన తరుణంలో మతపరమైన సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం జరగుతోందన్నారు. ఉగ్రవాదుల నుండి తుపాకి లాక్కునే ప్రయత్నంలో హార్స్ రైడర్‌ను కాల్చి చంపారని, ఆ యువకుడు ఒక ముస్లిం అని మర్చి పోకూడదని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో వసతులు కల్పించాలన్నారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 500 బోనస్ చెల్లించాలన్నారు.

కిషన్ రెడ్డి బొగ్గు శాఖ మంత్రి ఉండగానే సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేశారన్నారు. సింగరేణి విషయంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీకి తేడా లేదన్నారు. సింగరేణిని కాపాడుకునే సోయి ఈ మూడు పార్టీలకు లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, బీమా సాహేబ్, యు శ్రీనివాస్, డినరేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌వీరయ్య, పాల్గొన్న సీపీఎం నాయకులు

తునికాకు సేకరణపై సన్నగిల్లుతున్న ఆసక్తి



- కూలీలకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు
- ఆకు, కూలీలు లేక టెండర్లకు ముందుకు రాని కాంట్రాక్టర్లు
- జిల్లాలో అమ్ముడుపోని తునికాకు యూనిట్లు
- 7 యూనిట్లకు 3 యూనిట్లలోనే టెండర్లు పూర్తి
- 28 కల్లాల్లో ఆకుల సేకరణ బంద్, జిల్లా లక్ష్యం 7600 ఎస్‌బీలు
- మే తొలి వారంలో ఆకు సేకరణ, గతేడాది 50 ఆకుల కట్టకు రూ. 3

మంథని, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): అటవీ ప్రాంతాల్లోని గ్రామీణ కూలీలకు వేసవిలో ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న తునికాకు సేకరణపై ఆసక్తి సన్నగిల్లుతోంది. పదేళ్ళ క్రితం వరకు యేటా తునికాకు సీజన్‌లో వచ్చే ఆదాయంతో కుటుం బంలో ముఖ్యమైన కార్యక్రమాలను గట్టెక్కించునే వారు. రాను రాను గ్రామీణులు ఆకు సేకరణకు ముందుకు రావడం లేదు. యేటా అడవులు, గుట్టలు అంతరించిపోవడం, ఆకు లభ్యం కాకపోవడం, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు స్థానికంగా అందుబాటులోకి రావడంతో పల్లె జనం తునికాకు సేకరణపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఈ కారణాలకు తోడు నాణ్యమైన తునికాకు లభ్యం కాకపోవడంతో యూనిట్ల కోసం టెండర్లు వేసే కాంట్రాక్టర్లు సైతం ముందుకు రావడం లేదు. గతంలో తునికా కు యూనిట్ల కోసం కాంట్రాక్టర్లు పోటీ పడి టెండర్లు దక్కించు కునే వారు. ప్రస్తుతం పరిస్థితి క్రమంగా తగ్గుతూ వస్తుంది.

మంథని, పెద్దపల్లి ఫారెస్టు రేంజి పరిధిలో మంథని-1, ఖమ్మంపల్లి, ముత్తారం-ఎ, ముత్తారం-బీ, రామగుండం, పెద్దపల్లి, కల్వచర్ల యూనిట్లు ఉండగా వాటిలో తునికాకు సేకరణ కోసం ప్రభుత్వం ద్వారా ఆటవీ శాఖ టెండర్లు ఆహ్వానించగా ముత్తారం-బీ, ఖమ్మంపల్లి, కల్వచర్ల కేవలం మూడు యూనిట్లనే కాంట్రాక్టర్లు తీసుకున్నారు. మిగితా 4 యూనిట్లలో ఆకు సేకరణకు కాంట్రాక్టర్లు టెండర్లు తీసుకులేదు.

జిల్లాలోని 7 యూనిట్లలో 47 ఆకుల కళ్ళాలు, 7600 స్టాండర్ బ్యాగ్‌ల టార్గెట్ ఉండగా వాటిలో ఈ సంవత్సరం 3 యూనిట్లలో మాత్రమే టెండర్ ప్రక్రియ ముగియడంతో వాటి పరిధిలోని 18 కళ్లాల్లో ఆకు సేకరణ జరగనుంది. మిగితా 29 కళ్ళాలల్లో ఈఏడు ఆకు సేకరణ జరగడం లేదు. ముత్తారం యూనిట్ పరిధిలోని దర్యాపూర్, హరిపురం, కేశనపల్లి, మచ్చుపేట, ఖైదం బండ, పారుపల్లి గ్రామాల్లో 900 స్టాండర్ బ్యాగుల లక్ష్యంగా ఆకుల కళ్ళాలు ఏర్పాటు చేయనున్నారు. ఖమ్మంపల్లి యూనిట్ పరిధిలోని చిన్నఓదాల, ధర్మారం, గోపాల్‌పూర్, జిల్లల్లపల్లి-ఎ, జిల్లల్లపల్లి-బీ, ఖమ్మంపల్లి-ఎ, ఖమ్మంపల్లి-బీ, సీతంపల్లి గ్రామాల్లో 1700 స్టాండర్ బ్యాగుల లక్ష్యం. కల్వచర్ల యూనిట్ పరిధిలోని గౌరెడ్డిపల్లి, రత్నాపూర్, సబితం, వెన్నంపల్లి గ్రామాల్లో 200 స్టాండర్ బ్యాగుల లక్ష్యంగా కళ్ళాలు ఏర్పాటు చేయనున్నారు. 50 ఆకుల కట్టకు రూ. 3 గత ఏడాది కాంట్రాక్టర్లు కూలీలకు చెల్లించారు. ఈఏడాది ఇంకా కట్ట రేట్ నిర్ణయించలేదు. వెయ్యి ఆకు కట్టలు ఒక స్టాండర్ బ్యాగ్‌గా లెక్కిస్తారు. మే తొలి వారంలో టెండర్లు పూర్తయిన ముత్తారం-బీ, ఖమ్మంపల్లి, కల్వచర్ల యూనిట్ల పరిధిలోని 18 కళ్లాల్లో తునికాకు సేకరణ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. యూనిట్ల పరిధిలోని ఆయా అటవీ గ్రామాల్లో వారం లేదా 10 రోజుల పాటు తునికాకు సీజన్ సందడి కొనసాగునుంది.

కాలిబూడిదైన ఈతవనం

మూడు వేలకుపైగా చెట్లు దగ్ధం



బండలింగాపూర్ శివారులో కాలిపోయిన ఈత చెట్లు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్, 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బండ లింగాపూర్ గ్రామ శివారులోని శుక్రవారం ఈతవనం దగ్ధమైంది. గ్రామ శివారులో గీత కార్మికులు మూడు ఎకరాలలో ఈత చెట్లను పెంచుతున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉండవచ్చునని స్థానికులు పేర్కొంటున్నారు. అగ్నిప్రమాదం తెలిసిన వెంటనే గీత కార్మికులు అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఈతచెట్లు కాలి బూడిదయ్యాయని గౌడ కులస్తులు పేర్కొన్నారు. ఈత వనం దగ్ధం కావడంతో ఉపాధి కరువవుతుందని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

సుల్తానాబాద్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాంబయ్యపల్లి శివారులోని గర్రెపల్లి చెరువులో గుర్తుతెలియని మహిళ(45) మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని మహిళ మృతదేహం కుళ్లినస్థితిలో ఉంది. జీన్స్ ప్యాంట్, మూడు షర్టులు వేసుకొని ఉంది. ఆమె ప్యాంట్ జేబులో మధ్యప్రదేశ్‌కు చెందిన లేఖన్‌సింగ్ పేరుతో ఉన్న పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డెబిట్‌కార్డు లభ్యమైంది. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే స్థానిక పోలీస్‌స్టేషన్ లేదా ఎస్ఐ సెల్ నంబర్ 8712656511కు సమాచారం అందించాలని ఎస్ఐ శ్రావణ్‌కుమార్ సూచించారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు

హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఎల్కతుర్తిలో బీఆర్‌ఎస్ నిర్వహించే సభకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మండలంలోని సింగాపూర్, చిన్న పాపయ్యపల్లి, కందుగుల గ్రామాల్లోని చెట్లకు పార్టీ రంగులువేసి పర్యావరణానికి హాని కలిగించారని దీనిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం యువజన కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పార్టీ కార్యక్ర మానికి చెట్లను వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు. చెట్లకు వేసిన పార్టీ వేసి రంగులపై తెలుపురంగు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాంత్, ఉమ్మడి సందీప్, పంజాల అరవింద్, సుమన్ తదితరులు ఉన్నారు.

సీజేరియన్లు తగ్గించి..

సహజ ప్రసవాలను ప్రోత్సహించాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ

హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): సీజేరియన్లు తగ్గించి.. సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆయన హుజూరాబాద్ మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, , జమ్మికుంట జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవుట్‌రీచ్ కేంద్రాల్లో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికీ స్ర్కీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రిలో వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మధు, జిల్లా హెల్త్ ఎడ్యూకేటర్ పంజాల ప్రతాప్, జమ్మికుంటలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యూకేటర్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లందకుంట: ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట పీహెచ్‌సీలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో కూలర్లు, డ్రమ్ములు, పాతటైర్లు, తదితర వాటిలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. అనంతరం ఫార్మసీ స్టోర్‌లో వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, లేబరేటరీ, ఎన్సీడీ క్లీనిక్‌లను సందర్శించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులను వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కల్యాణ్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





హుజూరాబాద్‌లో వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, ఇల్లందకుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

శాతవాహనలో ఎంఫార్మసీ పరీక్ష వాయిదా

గణేశ్‌నగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయంలో ఈ నె 28 నిర్వహించనున్న ఎంఫార్మసీ మొదటి సెమిస్టర్ పరీక్ష వాయిదా వేసినట్లు విశ్వ విద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. అదే రోజున ఆర్‌ఆర్‌బీ పరీక్ష ఉందని, ఎం ఫార్మసీ పరీక్షను 29కి వాయిదా వేసినట్టు పేర్కొన్నారు.

హక్కుల సాధనకు ఐఎన్‌టీయూసీ కృషి

ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీంపాషా

జ్యోతినగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల సాధనకు ఐఎన్‌టీయూసీ రాజీలేని పోరాటం చేస్తున్నదని యూనియన్ జాతీయ సీనియర్ కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాబర్ సలీంపాషా తెలిపారు. శుక్రవారం ఎన్టీపీసీ పీటీ ఎస్‌లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాబర్ మాట్లాడారు.



మాట్లాడుతున్న బాబర్ సలీంపాషా

దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా గుర్తింపు పొందిన ఐఎన్‌టీయూసీ సంఘ టిత, అసంఘటిత రంగ కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తున్నదన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఐఎన్‌టీయూసీని మరింత బలోపేతం చేసేందుకు కొత్త కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు. నూతన కార్యవర్గం జిల్లాలో అన్నివర్గాల కార్మికుల డిమాండ్ల సాధనకు కృషి చేస్తుందన్నారు. ప్రధానంగా ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్‌ఎఫ్‌సీఎల్‌తోపాటు అసంఘటిత రంగంలోని ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, బీడీ కార్మికులు తదితర కార్మికుల కోసం పనిచేస్తుందన్నారు. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు జిల్లా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో అన్ని యూనియన్లతో సమన్వయం చేసుకొని సమ్మె విజయవంతానికి కృషి చేస్తామని బాబర్ తెలిపారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బూమళ్ల చందర్, ప్రధాన కార్యదర్శి విజయ్ మోహన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ పెద్దపల్లి జిల్లా కమిటీ..

ఐఎన్‌టీయూసీ పెద్దపల్లి జిల్లా కార్యవర్గాన్ని యూనియన్ జాతీయ కార్యదర్శి బాబర్ సలీంపాషా సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బూమళ్ల చందర్, ప్రధాన కార్యదర్శిగా విజయ్ మోహన్, ఉపాధ్యక్షులుగా నీరటి శంకర్, మేకల సతీష్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలుగా కుల్ల వెంకటేశ్వర్లు, కనకయ్య, జునుతుల సమ్మిరెడ్డి, కొమరయ్య, కోశాధికారిగా సురేందర్, జాయింట్ సెక్రెటరీలుగా నయీం పాషా, బొద్దున శీనివాస్, ఎండీ జమీల్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

బడి భద్రత ఎలా?

- పాఠశాలలకు ప్రారంభమైన వేసవి సెలవులు
- ప్రభుత్వ పాఠశాలల్లో విలువైన సామగ్రి

హుజూరాబాద్ రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వపాఠశాలలకు రాత్రి పూట కాపాలాదారుల లేక రక్షణ కరువైంది. వేసవిసెలవులు ప్రారంభమయ్యాయి. దీంతో విలువైన కంప్యూటర్లు, గ్రీన్‌చాక్ బోర్డులు, టీవీలు, బెంచీలు, ల్యాబ్ పరికరాలు ఇతర సామగ్రి భద్రత అధికారులకు ప్రశ్నార్థకంగా మారింది. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలు గ్రామాలకు దూరంగా ఉన్నాయి. ఇలాంటి చోట్ల చోరీలు జరగడానికి ఎక్కువగా అవకాశం ఉంది. ఏ పాఠశాల లోనూ సీసీ కెమెరాలు లేవు. కిటికీలు, తలుపులు కూడా సరిగ్గా లేకపోవడం సమస్యగా మారింది. పలు చోట్ల ప్రభుత్వ పాఠ శాలల్లో అసాంఘిక కార్యకలా పాలు చోటు చేసుకుంటున్నాయి. విద్యా ర్థులు టెక్నికల్‌స్కిల్స్ పెంపొందించడానికి కొన్ని సంస్థలు ప్రాథమిక పాఠశాలలకు కంప్యూటర్లు, విలువైన తరగతి సామగ్రిని అందజేశారు. వాటి భద్రత ప్రస్తుతం ఆందోళనక రంగా మారింది.



చెల్పూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

కాపాలాదారులను నియమించాలి..

వేసవి సెలవులు ముగిసే వరకు తాత్కలిక పద్ధతిలోనైనా ఉన్నతపాఠశాలలకు కావలాదారులను నియమించాలి. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు కూడా కొంత బాధ్యత అప్పగిస్తే మేలు. కంప్యూటర్లు ఉంచిన గదులకు తలుపులు, కిటికీలు పటిష్ఠంగా ఉండేలా చూసుకోవాలి. పాఠశాల ఆవరణల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.

అందరూ కలిసి కాపాడుకోవాలి..
భూపతి శ్రీనివాస్, ఎంఈవో,
హుజూరాబాద్



ఉన్నతపాఠశాల్లో కంప్యూటర్లు ఉన్నాయి. భద్రత ఉన్న గదుల్లోనే కంప్యూటర్లు ఉన్నాయి. గ్రామాల్లో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు వేసవి సెలవుల్లో పాఠ శాలలపై ఓ కన్నేసి ఉంచాలి. పాఠశాలల ఆస్తులను అందరూ కలిసి కాపాడుకోవాలి.

చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి



దత్తత తీసుకున్న దంపతులకు ఉత్తర్వులు అందజేస్తున్న కలెక్టర్

కరీంనగర్ అర్బన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహంలో పెరుగుతున్న ఆరునెలల శిశువును పూణేకు చెందిన దంపతులు రెండు నెలల క్రితం దత్తత ఇచ్చారు. ఆ దంపతుకు దత్తత ఉత్తర్వులను కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దత్తత తీసుకోవాలన్నుకవారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీసీపీవో పర్వీన్, పీవో తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరసన



ఎస్‌యూలో నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్, పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లు

గణేశ్‌నగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయంలోని కాంట్రాక్ట్, పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ వద్ద చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైం ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న వారందరూ కొన్ని దశాబ్దాలుగా యూనివర్సిటీ విద్యా వ్యవస్థను తమ బోధనతో కాపాడుకుంటూ వచ్చిన వాళ్లేనని, వారి సేవలను గుర్తించాలని కోరారు.

అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలకు ప్రభుత్వం ఆదేశం

కరీంనగర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఉన్న సమయంలో.. 11 ఏళ్ల క్రితం జరిగిన ఓ అవినీతి వ్యవహారంలో బాధ్యులైన అధికారుల నుంచి డబ్బులు రికవరీ చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 11 ఏళ్ల క్రితం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 16 ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో భారీగా అవినీతి జరిగింది. దీనిపై విచారణ జరిపిన ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పదవీ విరమణ పొందిన అధికారులు మోహన్‌రెడ్డి నుంచి 45 లక్షలు, రాములు నుంచి 11 లక్షలు, రాధమ్మ, సుభద్ర, విజయలక్ష్మి పెన్షన్ నుంచి రెండు శాతం రివకవరీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. సీనియర్ అసిస్టెంట్ జయకృష్ణ నుంచి 24 లక్షలు రికవరీ చేసి అతడిని రివర్షన్ చేసింది. ఏడీ సరస్వతి, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, ధర్మయ్యను మళ్లీ తప్పులు చేయవద్దని ప్రభుత్వం హెచ్చరించింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమయ్య మాట్లాడుతూ ఐడీసీఎస్‌లో అవినీతికి పాల్పడ్డ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి



సైనీశ్రీ (ఫైల్)

మానకొండూర్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన గొల్లెన కోమలత-సంతోష్ దంపతుల కుమార్తె సైనీశ్రీ(8) శుక్రవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెంది. వివరాల్లోకి వెళితే.. సంతోష్ కరీంనగర్-వరంగల్ ప్రధానరహదారి పక్కన నూతన ఇంటిని నిర్మించాడు. దాని పక్కన సిమెంట్ ఇటుకలతో వాటర్ ట్యాంకును నిర్మించారు. బంధువుల ఇంటిలో ఫంక్షన్ ఉండగా తన చిన్న కుమార్తె వెళ్లగా గురువారం పెద్ద కుమార్తె సైనీశ్రీని తల్లిదండ్రులు కొత్తగా నిర్మించిన వాటర్ ట్యాంకులో నీటిని నింపేందుకు తీసుకెళ్లారు. ట్యాంకు పక్కన సైనీశ్రీ ఆడుకుంటున్న సమయంలో ట్యాంకు కూలిపోయి చిన్నారి మీద పడి తీవ్రగాయాల పాలైంది. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రాత్రి మృతి చెందింది. మృతురాలు రెండో తరగతి చదువుతోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంజీవ్ తెలిపారు.

ఉగ్రవాదుల దాడిపై నిరసనల వెల్లువ


సిరిసిల్లలో ముస్లింల ర్యాలీ


రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..


ఇల్లంతకుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు


వేములవాడలో నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : కాశ్మీర్ పహల్గా ఘటనను నిరసిస్తూ సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లజెండాలతో ర్యాలీ చేపట్టారు. సిరిసిల్ల పట్టణం పత్తిపాక వీధిలోని మజీద్‌లో ప్రార్థనల అనంతరం ముస్లింలు పహల్గాం ఘటనకు వ్యతిరేకంగా ఉన్మాదుల మారణహోమంను ఖండిస్తూ పట్టణ ప్రధాన రహదారులు గుండా నల్ల జెండాలతో పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ భారీ ర్యాలీ నిర్వహించి నిరసనలు తెలిపారు. మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ, మాజీ అధ్యక్షులు ఎండీ సలీం, ఎండీ సత్తార్, నాయకులు సయ్యద్ సమదద్, మునీర్, ముజీద్, సోహెల్, ఫయాజ్, వాజిద్, చాంద్‌పాషా, యువకులు పాల్గొన్నారు.

కాగా, సిరిసిల్ల పట్టణం రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి మృతుల బంధువులకు సంఘం సభ్యులు సానుభూతి తెలుపుతూ నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, మడుపు ప్రమోదరెడ్డి, నరెడ్ల రాఘవరెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి, దబ్బు తిరుపతిరెడ్డి, గడ్డమీద ప్రసాద్ రెడ్డి, కూతురు వెంకట్‌రెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, దుంద్రా జలజారెడ్డి, ముసుకు తిరుపతిరెడ్డి, ఏమిరెడ్డి కనకరెడ్డి, జవ్వెంతుల లక్ష్మారెడ్డి, మంద బాల్‌రెడ్డి, ఎడ్మల హనుమంతరెడ్డి, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

● ఇల్లంతకుంట : జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తు ముస్లీంలు ర్యాలీ నిర్వహించారు. మండలకేంద్రంలోని జామామసీదు నుంచి బస్టాండ్ మీదుగా శుక్రవారం ర్యాలీ కొనసాగింది. అనంతరం మౌనం పాటించారు. నయిం, సాదుల్, అజీం, ఫహీం, ఇమ్రాన్, ఆసీఫ్‌రజా, అశ్వక్, బబ్లు, జావీద్, అభీద్, ఖదీర్, నవాబ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

● వేములవాడ : పహల్గాం ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ శుక్రవారం నమాజ్ అనంతరం వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి శాంతి ర్యాలీ నిర్వహించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు అక్రమ పాషా, మసీదు కమిటీల అధ్యక్షులు షేక్ ఇమామ్, సర్వర్ పాషా, బషీర్, నవాబ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

● కోనరావుపేట : జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపిన ఘటనను నిరసిస్తూ ముస్లింలు మసీదులో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కోనరావుపేట మండలం సుద్దాల మసీదులో ముస్లింలు మాజీ కోఆప్షన్ మెంబర్ యాకూబ్, రియాజ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. సిద్ధి గయాజ్, కరీం, యాకూబ్, రియాజ్, ఇంతయాజ్, సిద్ధిక్, యాసిన్, కాయాస్, అహ్మద్, మోసిన్, రహీం పాల్గొన్నారు.

● ఇల్లంతకుంట : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని నిరసిస్తు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఇల్లంతకుంట, గాలిపెల్లి గ్రామాలలో శుక్రవారం కొవ్వత్తులు పట్టుకొని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఏగుర్ల శ్రీనివాస్, మహేష్, నాగరాజు, పర్శరాం, తూముకుంట మోహన్‌రెడ్డి, కట్ట ఎల్లారెడ్డి, కొట్టె వెంకన్న, గోపాలచారి, ఈదుల రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, కిషన్, దత్తు, రాజేశ్వరశర్మ, నారాయణ, చంద్రయ్యసుమన్ తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : జమ్ముకాశ్మీర్ పహల్గాంలో జరిపిన ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మదీనా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్‌హమీద్, మదీనా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఖాసీం, గౌసోద్దీన్, హైదర్ బాబా, మౌలానా అక్రం రాజా, ఇమామ్ సలీం, ఖలీద్, మహ్మద్ ర ఫీక్, ఇమామ్ జానీ, ఉస్మాన్, హసేన్, నజీం, తదితరులు పాల్గొన్నారు.

● రుద్రంగి : జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందినవారి ఆత్మకు శాంతి చేకూరాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, గట్ల మీనయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, పల్లి గంగాధర్, సిరికొండ రవి, ఆకుల గగన్, దయ్యాల శ్రీనివాస్, పుట్కాపు మైపాల్‌రెడ్డి, స్వర్గం పరంధామ్, సూర యాదయ్య, ఎర్రం అరవింద్, చేలుకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


సుద్దాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన


ఇల్లంతకుంటలో కొవ్వొత్తులతో ర్యాలీ


తంగళ్లపల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన


రుద్రంగిలో కొవ్వొత్తులతో నివాళి

ఈసారైనా బీ(ధీ)మా వచ్చేనా..?

(5వ పేజీ తరువాయి)

రూ.90వేల పరిహారం అందుతుంది. జిల్లా, మండల, గ్రామాల యూనిట్ లుగా పంటల బీమా వర్తిస్తుందని రైతులు ఎదురుచూస్తున్నారు.

● జిల్లాలో 1.10 లక్షల మంది రైతులకు లబ్ధి

ఫసల్ బీమా యోజన అమలుచేస్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1.10 లక్షల మంది రైతులతో పాటు 80వేల మంది కౌలు రైతులకు కూడా ఉపయోగపడనుంది. జిల్లాలో పట్టాదారులతో పాటు కౌలు రైతులకు కూడా ప్రభుత్వం భరోసా కల్పించే హామీ లు ఇచ్చిన నేపథ్యంలో కౌలు రైతులకు ఉపయోగ పడుతుందని భావిస్తున్నారు. జిల్లాలోని 13 మండ లాలు, 171 రెవెన్యూ గ్రామాలు, 260 గ్రామపం చాయతీల పరిధిలో 83వేల హెక్టార్‌లలో భూకమ తాలు ఉన్నాయి. జిల్లాలో 2.43 లక్షల ఎకరాల్లో భూములు ఉండగా, 2.47 ఎకరాకలకు సంబంధించి 81,416 ఎకరాలు 75,931 మంది రైతుల వద్ద ఉంది. 2.47 నుంచి 4.93 ఎకరాలకు సంబంధించి 25,092 మంది రైతుల వద్ద 86,460 ఎకరాలు, 4.94 నుంచి 9.87 ఎకరాలకు సంబంధించి 8,346 మంది రైతుల వద్ద 53,560 ఎకరాలు, 9.88 నుంచి 24.70 ఎకరాలకు సంబంధించి 1,427 మంది రైతుల వద్ద 18,962 ఎకరాల భూమి ఉంది. 87 మంది రైతుల వద్ద 24.71 ఎకరాలకు పైన 2,756 ఎకరాల భూములు ఉన్నాయి. ఇందులో వానాకాలంలో 2.40 లక్షల ఎకరాలు, యాసంగిలో 1.80 లక్షల ఎకరాల వరకు సాగు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా వరి రెండు సీజన్‌లలోనూ 1.77 లక్షల ఎకరాల వరకు సాగు చేస్తున్నారు. ఫసల్ బీమా యోజన అమలైతే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎదురుచూస్తున్నారు.

రజతోత్సవ సభపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదా?

- యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అరుట్ల మహేశ్‌రెడ్డి

ముస్తాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : రజతోత్సవ సభపై ఉన్న శ్రద్ధ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు నియోజక వర్గ ప్రజలు రైతులపై లేదని యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అరుట్ల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్‌లో శుక్రవారం అరుట్ల మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలకు అన్నదాతలు ఆగమైతుంటే రైతులు అండగా ఉండాల్సింది పోయి సభపై కేటీఆర్ దృష్టి పెట్టడం సిగ్గుచేటన్నారు. మండలంలో వందల ఎకరాల్లో వరి పంట, మామిడి తోటల రైతులు నష్ట పోతే వారిని పరామార్శించకపోవడంపై మండిపడ్డారు. ఓటు వేసి నియోజక వర్గ ప్రజలకు భరోసానివ్వకుండా, రజతోత్సవ సంబురాల్లో తలమునకలై సంబురాలు చేసుకోవడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితిల్లో రైతులకు అండగా నిలిచి ధైర్యం నింపకపోవడం సిగ్గు చేటన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల మధ్యలో ఉండి వారికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కెకె మహేందర్‌రెడ్డి అండగా ఉంటున్నారన్నారు. నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

రేపాకలో తీరిన లోవోల్టేజి సమస్య

ఇల్లంతకుంట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేపాక గ్రామంలో లోవోల్టేజి సమస్య తీరిందని మాజీ ఎంపీటీసీ ఖాత సుమలతమల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల ఇల్లంతకుంటలో జరిగిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో గ్రామంలో రూ.3.60లక్షలతో 3 డీటీఆర్‌లను శుక్రవారం బిగించారన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సమాజంలో గౌరవం..


ఉత్తమ విద్యార్థులను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ఉత్తమ విద్యార్థులకు సమాజంలో మంచి గౌరవం దక్కుతుందని ప్రిన్సిపాల్ దేవరాజం పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర కృషి, అధ్యాపకుల ప్రోత్సాహంతో సాగర్, ఉదయశ్రీ, మహాలక్ష్మి, వినయ్, అనీల్‌లు మంచి మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు. ఇదే పట్టుదలతో చదివి భవిష్యత్తులో మరింత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మల్లారెడ్డి, సతీష్‌రెడ్డి, దేవరాజు, శంకరయ్య, లక్ష్మణ్, జీవన్‌బాబు, శ్రీనివాస్, రాజశేఖర్, మమత, మోహీనొద్దీన్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక దినోత్సవం విజయవంతం చేయాలి

వేములవాడ, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మే 1న నిర్వహించే కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు కోరారు. వేములవాడ పట్టణంలోని లేబర్ అడ్డ వద్ద శుక్రవారం నాడు కార్మిక దినోత్సవ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు లక్ష్మణ్, రాజయ్య, తోట వెంకటేశం, సంధ్య, రాజవ్వ, లక్ష్మి, పోషవ్వ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీ ఎత్తున తరలిరావాలి

ముస్తాబాద్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ శరత్‌రావు నివాస గృహంలో పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సురేందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సాధన కోసమే కేసీఆర్ సారథ్యంలో ఏర్పడిన ఉద్యమ పార్టీ 25వ రజతోత్సవ సభను భారీఎత్తున విజయవంతం చేయాలన్నారు. ఎన్నో ఒడిదొడుకుల ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ గత పదేళ్ల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ సర్వర్‌పాషా, సంతోష్‌రావు, నల్ల నర్సయ్య, చెవుల మల్లేశ్, శీలం స్వామి, జహంగీర్, అన్వర్‌పాషా, ఎలుసాని దేవయ్య, రవి, శరయ్య, దొరగొల్ల బాలయ్య, గుణ, అనమేని రాజు తదితరులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్, అగ్రహారం, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు జగన్మోహన్‌రెడ్డి, నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, గౌస్, బాబు, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, బుచ్చాగౌడ్, గణపతి, రాములు, కిషన్, బాబు, రాజేందర్, గోపాల్, రవి పాల్గొన్నారు.

శుద్ధ జల కేంద్రాన్ని మరమ్మతు చేయించాలి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలోని శుద్ధ జల కేంద్రాన్ని మరమ్మత్తు చేసి జలం అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని శుద్ధ నీటి కేంద్రం గత 20 రోజులుగా పని చేయడం లేదని పేర్కొన్నారు. తాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి మరమ్మత్తు చేయించి నీటిని అందించాలని విన్నవించారు. కార్యక్రమంలో గణేశ్, లక్ష్మణ్, పవన్, సృజన్ పాల్గొన్నారు.

దురుసు ప్రవర్తన సరికాదు..

వీర్నపల్లి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : అటవీప్రాంతానికి నడుపుతున్న ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు ప్రయాణికులపై దురుసు ప్రవర్తన మానుకోవాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ హెచ్చరించారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మారుమూల పల్లెల నుంచి ఆర్టీసీ బస్సులో వెళ్తున్న గర్భిణులు, బాలింతలు, వృద్ధులు గ్రామంలో బస్సును ఆపాలని బతిమిలాడినా ఆపకుండా సిరిసిల్ల డిపోకు చెందిన ఓ డ్రైవర్ మహిళలతో దురుసుగా ప్రవర్తించాడన్నారు. సదరు డ్రైవర్‌పై ఉన్నతాధికారులు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు గజ్జల అశోక్, నగరపు పోచయ్య, లంక రాజయ్య, దొమకొండ స్వామి, మల్యాల గోవర్ధన్, లింగంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన

- గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కల్పించాలి - ఆ దిశగా పకడ్బందీ చర్యలు - కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా


ఎల్లారెడ్డిపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మలేరియా నిర్మూలన అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతోందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. గతయేడాది జిల్లాలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, ఆ దిశగా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మలేరియా నిర్మూలన అవగాహన ర్యాలీని జెండా ఊపి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మలేరియారహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. మురుగునీటి కాల్వలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. దోమల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది మలేరియా లక్షణాలు ఉన్న రోగులకు పరీక్షలు నిర్వహించి సరైన వైద్యం అందించాలని అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రజిత, ప్రోగాం అధికారి అనిత, సీహెచ్‌సీ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ప్రదీప్, పీహెచ్‌సీ వైద్యాధికారి సరియా అంజుమ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

వీర్నపల్లి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వానికి సమస్యలను విన్నవించేందుకు వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నామని గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు న్యాత నర్సయ్య అన్నారు. వీర్నపల్లి మండలం నుంచి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ ప్రజా భవన్ వెళ్తుండగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు న్యాత నర్సయ్య, ఉపాధ్యక్షుడు లద్దూరి నర్సయ్య, కార్యదర్శి మంత్రి వినీత్, సభ్యులు బానోతు రాజు, క్యారం రమేష్‌లను అడ్డుకొని పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీకార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సార్వత్రిక సమ్మెపై కార్మిక సంఘాల సదస్సు


సిరిసిల్ల సదస్సులో అభివాదం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం శివనగర్ శివాలయం కళ్యాణ మండపంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయడం కోసం జిల్లా కార్మిక సంఘాల సదస్సును నిర్వహించారు. కార్మిక సంఘాల ఐక్యతను చాటుతూ కార్మిక సంఘాల జిల్లా నాయకులు అభివాదం చేశారు. అనంతరం కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడులో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జిల్లా నాయకులు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న 29 లేబర్ చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులను రోడ్డుపాలు చేసే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరిక కావాలన్నారు. సమ్మెను విజయవంతం చేయాలన్నారు.

ఈ సదస్సులో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూర రమేష్, జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, ప్రధాన కార్య దర్శి కోడం రమణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకురాలు గొట్టె రుక్మిణి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, ఏఐఎఫ్‌టీయూ(న్యూ)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు ఆకుల రాములు, ఏఐఎఫ్‌టీయూ నాయకులు అనుసూయ, నాయకులు జిందం ప్రసాద్, గుర్రం సతీష్, కార్మికులు పాల్గొన్నారు.

గ్రామీణ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణగౌడ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని ఇప్ప వజ్రమ్మ-నారాయణరెడ్డి స్మారక గ్రంథాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ యువకులు, ప్రజలు ముందుకు వస్తే జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, ఏజీపీ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి మహేందర్, తాజా, మాజీ సర్పంచ్ రజిత, రిటైర్డ్ ప్రొఫెసర్ శివారెడ్డి, నాయకులు హనుమంతు, నర్సయ్య, సతీష్, బాలకిషన్, గంగయ్య, శ్రీనివాస్, మనోజ్, మాధవరెడ్డి, ఎల్లం, అంజయ్య, లక్ష్మణ్, రమేశ్, రాజు, ప్రసాద్, బాలమల్లు, దేవేందర్, ఎల్లయ్య, కృష్ణవేణి, రాజమణి, మారియ, కవిత, లత తదితరులు పాల్గొన్నారు.


వజ్రమ్మ-నారాయణరెడ్డిలకు నివాళులర్పిస్తున్న చైర్మన్ సత్యనారాయణగౌడ్


ప్రైజ్ మనీ, సర్టిఫికెట్లతో విద్యార్థులు

డిగ్రీ కళాశాలలో వీడ్కోలు హంగామా..

గంభీరావుపేట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు సమావేశం జరిగింది. తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలను నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటాపాటలు అలరించాయి. విద్యలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రోత్సాహక ప్రైజ్‌మనీతో పాటు బహుమతులను అందజేశారు. జనరేటీవ్ ఏఐపై నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో భాగంగా ఫొటో ప్రజెంటేషన్, రంగోలీ కార్యక్రమంలో మూడవ సంవత్సరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

చందుర్తి ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని దేవునితండా, సనుగుల, రామారావుపల్లి, ఏనగల్ గ్రామాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్ కుమార్, జూనియర్‌అసిస్టెంట్ రమాదేవి, రుద్రంగి, మల్యాల యూనియన్ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడే పోస్టర్ ఆవిష్కరణ

బోయినపల్లి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపేట గ్రామంలో మేడే పోస్టర్, కరపత్రం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ మే 1న అమెరికాలోని చికాగోలో పెట్టుబడిదారులు వందలాది మందిని తుపాకీ తూటాలతో కాల్చి చంపారని, ఆ రక్తంలో తడిపి ఎగరేసిన జెండా ఎర్రజెండా అని అన్నారు. ఇప్పటికీ 8గంటల పని విధానం అమలు జరగడం లేదని, కార్మిక హక్కుల కోసం కార్మికులు అందరూ సంఘటితమై పోరాటం చేయాలన్నారు. అందుకే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేసి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల. వెంకన్న, లింగాల బాబాయ్, ఇల్లందుల అనూష, ఇల్లందుల మల్లవ్వ, ఇల్లందుల నర్సవ్వ, కురుమ రాజవ్వ, లింగాల. పద్మ, ఇల్లందుల ఎల్లవ్వ, ఇల్లందుల రాజమణి, ఇల్లందుల లావణ్య, లక్ష్మి, లింగాల దుర్గవ్వ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

రుద్రంగి ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఇందిరా చౌరస్తాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభిమాని సూర యాదయ్య చలి వేంద్రం ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమంలో తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి, మల్లేశం, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కదిరె శ్రీకాంత్‌గౌడ్ సూచించారు. మండలంలోని తెనుగువానిపల్లె గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ పోలీస్‌పై అవగాహన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దన్నారు. యువకులు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు. ఎండకాలంలో రాత్రి సమయంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులు గ్రామాలలో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలరాజు, వీపీవో సత్యనారాయణ, గామస్థులు పాల్గొన్నారు.

బాధితుడికి ప్రభుత్వ విప్ ఆర్థిక సాయం

చందుర్తి, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : గల్ఫ్‌లో అనారోగ్యం బారిన పడి స్వదేశానికి వచ్చేందుకు ఆర్థిక ఇబ్బందులుపడుతున్న వ్యక్తికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్థిక సాయం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని కట్ట లింగంపేటకు చెందిన తీగల గంగరాజం ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ అనారోగ్యానికి గురయ్యాడు. స్వదేశానికి వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్థులు ప్రభుత్వ విప్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఎంబసీ అధికారులతో మాట్లాడడంతో పాటు ఆర్థిక సాయం చేసి బాధితుడిని స్వదేశానికి రప్పించారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు గంగరాజంను పరామర్శించి ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భైరెన్ని అంజన్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షులు అవారి మనోహర్, యెల్ల దశరథం, ఏనుగుల పరశురాములు, మారుపాక పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.